క్లుప్తంగా

రాముకు డాక్టరేట్



హన్మకొండ కల్చరల్ : నగరానికి చెందిన భువనేశ్వరి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ మోత్కూరి రాము గౌరవ డాక్టరేట్ అందుకున్నాడు. పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ సామాజిక సేవ చేస్తున్నందుకు మధ్యప్రదేశ్ ఇండోర్‌లోని భువనేశ్వరి ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ రాముకు డాక్టరేట్ ప్రదానం చేశారు.

పల్సర్ ఎన్-150 బైక్ ఆవిష్కరణ



వరంగల్ : వరంగల్ ములుగు రోడ్డు సమీపంలోని అనికా బజాజ్ షోరూంలో నూతన పల్సర్ ఎన్-150 బైక్‌ను 3, 11వ డివిజన్ల కార్పొరేటర్లు జన్ను షీబారాణి, దేవరకొండ విజయలక్ష్మి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనికా బజాజ్ జీఎం గిరిధర్ మాట్లాడుతూ 150 సీసీ పల్సర్ ఎన్-150 బైక్‌ను నూతన హంగులతో విడుదల చేశారన్నారు. ఈ బైక్ 13.5 ఎన్ఎం టార్క్‌తో 14.5 గరిష్ట శక్తి, ఏబీఎస్ అత్యుత్తమ బ్రేకింగ్ సిస్టం కలిగి ఉందన్నారు. ఎల్ఈడీ ప్రొజెక్టర్ హెడ్ ల్యాంప్, ఎల్ఈడీ డే టైం రన్నింగ్ లైట్లు ఉన్నాయన్నారు. సింగిల్ సీట్ సెటప్, మస్క్యులర్ లుకింగ్ ఫ్యూయల్ ట్యాంక్ ఉందన్నారు. మూడు కలర్లలో అందుబాటులో ఉన్నాయన్నారు. సైడ్ స్టాండ్ ఇంజిన్ కటాఫ్ ఆప్షన కూడా ఉందన్నారు. కార్యక్రమంలో సేల్స్ మేనేజర్, స్టాఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

కొండెంగల పట్టివేత

న్యూశాయంపేట : హనుమకొండ జిల్లా ఆత్మకూర్ గ్రామ కార్యదర్శి గ్రామస్తుల సమాచారం మేరకు మంగళవారం హనుమకొండ, జనగామ జిల్లాల అటవీశాఖ అధికారిణి బి.లావణ్య ఆదేశాల మేరకు జూపార్కు రెస్క్యూ టీం సభ్యులు నాలుగు కొండెంగలను పట్టి తాడ్వాయి అటవీ సమీపంలో వదిలిపెట్టారు. కొండెంగలు గ్రామస్తులపై దాడి చేసి భయభ్రాంతులకు గురికావడంతో సమాచారం అందుకున్న రెస్క్యూ టీం సభ్యులు జూపార్క్ ఇన్‌చార్జి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విలాసాగరం రాజు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌ల సమక్షంలో వాటిని పట్టుకున్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి


కాజీపేట: వరంగల్ పశ్చిమ బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలు అంకిత భావంతో పని చేయాలని తెలంగాణ జాగృతి సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. కాజీపేటలోని పార్టీ ఎన్నికల కార్యాలయంలో మంగళవారం పలువురు కార్యకర్తలు వివిధ పార్టీలకు రాజీనామా చేసి రాగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎలకంటి రాములు, డివిజన్ అధ్యక్షుడు కుమ్మరి కోటిలింగం, సాంబయ్య, కె.సారయ్య, రాజ్‌కుమార్, బాబా తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన బోయినిపల్లి



హన్మకొండ: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావును కార్పొరేటర్ బోయినిపల్లి రంజిత్‌రావు కలిశారు. తన పుట్టిన రోజును పురస్కరించుకుని మంగళవారం హైదరాబాద్ ప్రగతి భవన్‌లో మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, మిఠాయి అందించగా శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి



రామన్నపేట : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం 24వ డివిజన్ ప్రెసిడెంట్ నారగోని స్వప్న మురళీగౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బీఎస్పీ నుంచి మహిళా కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన బీఎస్పీ సిటీ కన్వీనర్ సోమలక్ష్మి, బీఆర్ఎస్ నాయకురాలు అరుణతో పాటు 200 మంది మహిళలకు సురేఖ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సకినాల రజనీకాంత్, టీపీసీసీ సభ్యులు నల్గొండ రమేశ్, కార్యదర్శి మీసాల ప్రకాశ్, మాజీ కార్పొరేటర్ కత్తెరశాల వేణుగోపాల్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

దేశ సేవ చేయడం అభినందనీయం

- 10వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అజయ్‌నంద



ఎన్‌సీసీ విద్యార్థులను సన్మానిస్తున్న కల్నల్ అజయ్‌నంద, ప్రిన్సిపాల్ రాజారెడ్డి తదితరులు

విద్యారణ్యపురి : దేశ సేవకు అవకాశం రావడం అభినందనీయమని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ 10వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అజయ్‌నంద కందూరి అన్నారు. హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాలలో ఎన్‌సీసీ విద్యార్థులు 15 మంది వివిధ రకాల ఉద్యోగాలను సాధించారు. ముఖ్యంగా డిఫెన్స్ సర్వీస్, పారా మిలిటరీ, పోలీసు శాఖలో ఉద్యోగాలు పొందారు. 9 మంది ఎన్‌సీసీ అగ్ని వీరులుగా (అరవింద్, రాకేష్, నవీన్, సమ్మయ్య, రాజ్ కుమార్, వినయ్ అరుణ్, వికాస్) పోలీస్ కానిస్టేబుల్స్‌గా (సురేష్, శ్రావణ్ కుమార్, కొమ్ము రాకేష్) ఒకరు బీఎస్ఎఫ్ జవాన్ (మధుకర్)గా ఒకరు శశాస్త్రసీమా బల్ జవాన్ (మహేష్)గా, ఒకరు నేవీలో (మహేష్) ఉద్యోగాలు సాధించారు. వీరికి మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి రాజారెడ్డితో కలిసి కందూరి ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమానికి కల్నల్ అజయ్‌నంద ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మాతృదేశానికి సేవ చేయడంలో ఎల్లప్పుడూ ముందుండాలన్నారు. అదే విధంగా మిగతా విద్యార్థులు కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని ఉద్యోగాలు పొందాలని అందుకు యత్నించాలని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎన్‌సీసీలో దేశసేవకై ముందుండాలన్నారు. కార్యక్రమానికి ముఖ్యకర్తగా వ్యవహరించిన కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ కే ఓంకార్ ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను సన్మానించారు. అలాగే జాతీయస్థాయి షూటింగ్ పోటీలకు ఎంపికైన ఎన్‌సీసీ సాయికుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అధ్యాపకులు బి.విజయపాల్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాంబాబు, రమేష్, పాల్గొన్నారు.

తపాలా సేవలను వినియోగించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న రమాదేవి

మడికొండ: తపాలా శాఖ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఏఎస్‌పీ ఎం.రమాదేవి పిలుపునిచ్చారు. మంగళవారం మడికొండలోని రైతు వేదికలో జరిగిన సమావేశంలో రఫీ అధ్యక్షతన డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. తపాలా కార్యాలయంలో మహిళలకు, చిన్నపిల్లలకు, అన్ని వర్గాల ప్రజలకు తపాలా శాఖ అందించే పొదుపు, బీమా పథకాలు, ఐపీపీబీ, బ్యాంకింగ్ ద్వారా అందించబడే అన్ని సేవలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంలు సంధ్యారాణి, మల్లారెడ్డి, రాజేందర్, అనీల్, కిషన్, ఎం.శ్రీనివాసులు, ఎస్ విజయరామరాజు, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, స్థానికులు పాల్గొన్నారు.

సొంత నిధులతో విద్య, వైద్యం అందిస్తా

- వినయ్ భాస్కర్‌కు ఓటు వేస్తే మీరు రోడ్డు పాలవుతారు
- డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జంగా

నయీంనగర్ : వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే సొంత నిధులతో ఉన్నత స్థాయి విద్యా ప్రమాణాలు, కార్పొరేట్ హాస్పిటల్ ఏర్పాటు చేసి వైద్యం అందిస్తానని డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ 54వ డివిజన్ ఫైన్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ గ్యారంటీ కార్డుపై మహిళలకు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ప్రజల కనీస అవసరాలను పట్టించుకోలేదని ఆయనకు ఓటు వేస్తే మీరు రోడ్డు పాలు అవుతారన్నారు. నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేరలేదన్నారు. నగరం దాటితే పారిశ్రామికవేత్తగా చెలామణి అవుతూ చెన్నైలో ఆస్తులను కూడబెట్టి హనుమకొండలో అమాయకంగా ఉంటాడన్నారు. చేతకాని ఎమ్మెల్యే వల్లే నిధులు రాక హనుమకొండ అభివృద్ధి చెందలేదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కందికొండ చిన్నరాజు, కట్ల శ్రీనివాస్, మహిళా నాయకలు, యూత్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో ఎల్‌ఐసీ ముందంజ



బస్సును అందజేస్తున్న శ్యాంసుందర్

హన్మకొండ అర్బన్ : సేవా కార్యక్రమాల్లో ఎల్‌ఐసీ సంస్థ ఎప్పుడు ముందుండి సహకారం అందిస్తుందని ఎల్‌ఐసీ సౌత్ సెంట్రల్ జోనల్ మేనేజర్ ఎల్.కె.శ్యాంసుందర్ తెలిపారు. మంగళవారం నగరంలోని జులైవాడలోని బన్ను న్యూరో హెల్త్ రిహాబిలిటేషన్ ఇనిస్టిట్యూట్‌కు ఎల్‌ఐసీ అధ్వర్యంలో 40 సీట్ల స్కూల్ బస్సును సీఎస్సార్ ఫండ్ కింద అందజేశారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ ఎల్‌ఐసీ నిబంధనలకు అనుగుణంగా ఏ సంస్థలకైనా సీఎస్సార్ ఫండ్స్ కింద సహాయం అందించేందుకు తాము ఎప్పుడు ముందుంటామన్నారు. కార్యక్రమంలో బన్ను న్యూరో హెల్త్ రిహాబిలిటేషన్ ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకులు డాక్టర్ చరణ్‌జిత్‌రెడ్డి, సంస్థ ప్రధాన కార్యదర్శి ఈ.వీ శ్రీనివాస్‌రావు, ప్రిన్సిపాల్ వి.కిరణ్‌కుమారి, ప్రెసిడెంట్ వి.చంద్రజిత్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, ఎల్‌ఐసీ రీజినల్ మేనేజర్ ఉతుప్ జోసెఫ్, సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎం.సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి



పోర్ట్‌రోడ్డులో కారు డిక్కీని పరిశీలిస్తున్న సీఐ

ఖిలా వరంగల్ : ప్రజలు ఎన్నికల నిబంధనలపై అవగాహన పెంచుకుని వాటిని పాటించాలని మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్ టి.సురేష్ గౌడ్ సూచించారు. వరంగల్ జాతీయ రహదారిపై పోర్ట్‌రోడ్డు ఇసుక అడ్డా జంక్షన్‌లో మంగళవారం విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో సీపీ రంగనాథ్ ఆదేశాలు, వరంగల్ ఏసీపీ బోనాల కిషన్ సూచనల మేరకు వాహన తనిఖీలు చేపట్టామని తెలిపారు. ప్రయాణం సమయంలో రూ.50వేల నగదు కంటే ఎక్కువ మొత్తంలో తరలించ రాదని సూచించారు. అత్యవసరంగా నగదును తీసుకెళ్లే పరిస్థితి వస్తే అందుకు తగిన ఆధారాలు, రశీదులు, ధ్రువీకరణ పత్రాలు వెంట ఉండాలని తెలిపారు. వాహనాల్లో అక్రమంగా మద్యం, నగదు రవాణా చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. తనిఖీల్లో ఎస్సైలు వెంకన్న, శ్రీలత, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

పీఆర్‌సీ ఎరియర్స్ విడుదల చేయాలి

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని 2016కు సంబంధించిన 50 శాతం ఎరియర్స్‌ను అధ్యాపకులకు విడుదల చేయాలని కేయూ రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ (కుర్తా) అధ్యక్షుడు ఆచార్యులు ఎ.సదానందం, జనరల్ సెక్రటరీ వడ్డెరవీందర్ క్యాంపస్‌లోని పరిపాలనా భవనంలోని అకడమిక్ కమిటీ హాల్‌లో వీసీ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాస్‌రావుకు విన్నవించి వినతిపత్రంను సమర్పించారు. ఈ సందర్భంగా కుర్తా బాధ్యులతో, మరి కొందరు రిటైర్డ్ ఆచార్యులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా 70, 75 సంవత్సరాలు దాటిన రిటైర్డ్ ఆచార్యులకు క్వాంటమ్ పెన్షన్‌ను కూడా విడుదల చేయాలని వీసీ, రిజిస్ట్రార్లకు విన్నవించారు. అలాగే రిటైర్డ్ ఆచార్యులకు రావాల్సిన మూడు డీఏ ఏరియర్స్‌ను కూడా విడుదల చేయాలని కోరారు.

వీరోచిత పోరాటం భావితరాలకు స్ఫూర్తిదాయకం



ఠాణు నాయక్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సంఘాల నాయకులు

హన్మకొండ: భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఠాణు నాయక్ వీరోచిత పోరాటం బావి తరాలకు స్ఫూర్తిదాయకమని గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంఘం టీఎస్ ఎన్పీడీసీఎల్ శాఖ ప్రధాన కార్యదర్శి ఆజ్మీర శ్రీరాం నాయక్, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫోరిక ఈశ్వర్‌సింగ్ నాయక్ అన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని ఠాణునాయక్ విగ్రహానికి లంబాడ, బంజార గిరిజన సంఘాల నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో లంబాడీలు ప్రముఖ పాత్ర పోషించారన్నారు. ఈ పోరాటంలో ఠాణు నాయక్ వీరోచిత పోరాటం చేశారని, ఈ క్రమంలో రజాకార్లు, పోలీసుల కంటపడకుండా అజ్ఞాతంలో ఉండి పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో లంబాడ గిరిజన సంఘాల నాయకులు జైసింగ్ రాథోడ్, ఉదయ్ సింగ్, సమ్మయ్య రాథోడ్, వాంకుడోతు వీరన్న నాయక్ పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి



వరంగల్ క్రైం : పేకాట శిబిరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఎ.మధుసూదన్ తెలిపారు. సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధిలోని న్యూశాయంపేట పరిసర ప్రాంతంలో ఐదుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.13,860 నగదు, మూడు సెల్‌ఫోన్లు, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. న్యూశాయంపేటకు చెందిన రాసమళ్ల రాము, పిండి కొమురయ్య, రాసమళ్ల మధులను అదుపులోకి తీసుకోగా మరో ఇద్దరు నిందితులు న్యూశాయంపేటకు చెందిన కడప బాలేష్, కాసాని యామినికుమార్ పరారైనట్లు పేర్కొన్నారు. సీఐ పులి రమేష్, ఎస్సై లవణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

భగవద్గీత టైంబెల్ బహూకరణ



రామన్నపేట : వరంగల్ భద్రకాళి దేవస్థానాన్ని అంతర్జాతీయ వైశ్య ప్రతినిధులు మంగళవారం సందర్శించారు. అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానానికి భగవద్గీత టైంబెల్‌ను బహూకరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ఇంటర్నేషనల్ గవర్నర్ రవ్వ గీత, ఆఫీసర్స్ గుండా ప్రకాశ్, మల్యాల వీరమల్లయ్య, తోట నర్సయ్య, గంప సాంబమూర్తి, శ్రీరాం, శైలజ, గాదె వాసుదేవ్, టి.వీరన్న తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

కాజీపేట అర్బన్ : కాజీపేటకు నూతన డి ప్యూటీ తహసీల్దార్‌గా వంగపల్లి ప్రణయ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. హన్మకొండ తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌ఐగా విధులు నిర్వహిస్తున్న ప్రణయ్ పదోన్నతిలో భాగంగా డీటీగా కాజీపేటకు వచ్చాడు. ఇక్కడ డీటీగా విధులు నిర్వహిస్తున్న హేమ భూపాలపల్లి తహసీల్దార్‌గా పదోన్నతిపై బదిలీపై వెళ్లింది.

వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలి

- జిల్లా రైతు సంఘాల నాయకుల డిమాండ్



అభివాదం చేస్తున్న రైతు సంఘాల నాయకులు

కాశిబుగ్గ : రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరల గ్యారంటీ చట్టం చేసి వ్యవసాయ రంగాన్ని కాపాడాలని జిల్లా రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) ఆధ్వర్యంలో ఏసీరెడ్డినగర్ సీపీఎం కార్యాలయంలో రైతు సంఘాల జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా ఏఐకెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి పద్మ, ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల రమేష్, రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. కార్పొరేట్లకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టే మూడు నల్ల చట్టాలను సంపూర్ణంగా రద్దు చేయాలన్నారు. ఈ సదస్సులో ఎస్‌కేఎం జిల్లా కన్వీనర్లను ఎన్నుకున్నారు. వారిలో కన్వీనర్లుగా ఈ సంపెల్లి బాబు, కుసుంబ బాబురావు, వీరగోని శంకరయ్య, రాచర్ల బాలరాజు, ఓదెల రాజన్న, భూక్య సమ్మయ్య, మంద రవితో పాటు కమిటీని ఎన్నుకున్నారు. అంతకుముందు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్‌కేయూ రాష్ట్ర నాయకులు శోభన్‌నాయక్, నాగెల్లి కొమురయ్య, నెట్టెం నారాయణ, కోరబోయిన కుమారస్వామి, హంసారెడ్డి, మల్లికార్జున్, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ సారయ్య

రామన్నపేట : నగరంలోని శ్రీనివాస కాలనీలోని శృంగేరి శంకర మఠంలో శ్రీ శారద శరన్నవరాత్రి ఉత్సవాలు 14 నుంచి ప్రారంభం కానున్నట్లు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ప్రధాన అర్చకులు సంగమేశ్వ రజోషిలు పేర్కొన్నారు. ఉత్సవాల కరపత్రాన్ని మంగళవారం ఎమ్మెల్సీ శంకరసేవా సమితి సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ సారయ్య మాట్లాడుతూ ఉభయ జగద్గురువులు శ్రీ భారతి తీర్థ మహాస్వామి, విధుశేఖర భారతీస్వామి ఆశీస్సులతో ప్రతి ఏడాది మాదిరిగానే ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు.14న అమ్మవారిని పసుపు అలంకరణలో, హ రిద్ర దర్శనంలో సాక్షాత్కరిస్తారు. అక్టోబర్ 14 నుంచి 24 వరకు ఉదయం నుంచి రాత్రి వరకు నిత్యపూజ, హోమం, రుద్రాభిషేకం, సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతాయని తెలి పారు. కార్యక్రమంలో శంకర సేవా సమితి సభ్యులు శ్రీరంగాచారి, స్వామి, చంద్రశేఖర్, బలరామశాస్త్రి, సాంబమూర్తి, డాక్టర్ పోలా నటరాజు, దేవేందర్, భాస్కర్, రామరావు పాల్గొన్నారు.

13న సంఘీభావ బైక్ ర్యాలీ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాలమహానాడు నేతలు

హన్మకొండ అర్బన్ : భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ అతిపెద్ద విగ్రహాన్ని అమెరికాలోని మేరీ ల్యాండ్‌లో ఈనెల 14న ఆవిష్కరిస్తున్న సందర్భంగా ఈనెల 13న వరంగల్ ఎంజీఎం సెంటర్ నుంచి కాజీపేట రైల్వే స్టేషన్ వరకు సంఘీభావ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు జాతీయ మాలమహానాడు ఉపాధ్యక్షుడు మన్నె బాబురావు తెలిపారు. మంగళవారం నగరంలో మాల మహానాడు ట్రైసిటీ అధ్యక్షుడు అంకేశ్వర రామచంద్రరావుతో కలిసి ఆయన సంఘీభావ యాత్ర వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ర్యాలీలో దళిత బహుజనులు అధిక సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సాదు కుమారస్వామి, నాయకులు సింగారపు రవి ప్రసాద్, అంకుష్ రవికుమార్, కూనమల్ల రవికుమార్, దండు రవీందర్, సిరిమల్ల రాధాకృష్ణ, బండి సాంబయ్య, జనపట్ల సారయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

సైకాలజిస్టుల పాత్ర కీలకం



రామేశ్వరాన్ని సన్మానిస్తున్న రాంచంద్రం

కేయూ క్యాంపస్: ఆధునిక సమాజంలో అనేక రకాలుగా మానవాళి మానసికంగా ఒత్తిడులకు గురవుతున్నారని అలాంటి మానసిక రుగ్మతల నుంచి బయటపడేలా కౌన్సిలింగ్ ద్వారా చేయవచ్చని అందుకు సైకాలజిస్టులే కీలకపాత్ర అని కేయూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం రిటైర్డ్ ఆచార్యులు, సైకాలజీ విభాగం ఆచార్యులు గజ్జల రామేశ్వరం అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా యూనివర్సిటీలోని సైకాలజీ విభాగంలో విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మానసిక ఆరోగ్యంతో అనేక నష్టాలు కలుగుతాయన్నారు. ఆరోగ్యరంగంలో పనిచేస్తున్న వారిలో వ్యక్తిత్వ వికారాలు, మానసిక రుగ్మతలున్నాయన్నారు. కుటుంబ సభ్యుల వివక్షతతో కూడా పలు కారణాలతో మానసిక రోగులకు సరైన చికిత్స అందటం లేదన్నారు. కేన్సర్ బారిన పడిన వారికి చికిత్సతో పాటుగా ముఖ్యంగా మనోధైర్యం కల్పించాల్సిన అవసరం ఉంటుందన్నారు. సమావేశంలో సైకాలజీ విభాగం అధిపతి ఆచార్య వి.రాంచంద్రం, డాక్టర్ ఎఫ్రిమ్‌రాజు తదితరులు పాల్గొన్నారు. కగా రామేశ్వరంను సైకాలజీ విభాగం అధిపతి ఆచార్య విరాంచంద్రం శాలువా వాకప్పి సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అడ్మిషన్లలో అవకతవకలపై వినతి

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో పీహెచ్‌డీ అడ్మిషన్లలో అవకతవకలు జరిగాయని ఆరోపణలతో కూడిన పలు అంశాలను మంగళవారం కేయూ జేఏసీ నాయకులు హైదరాబాద్‌లో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య ఆర్.లింబాద్రిని కలిసి విన్నవించారు.అలాగే యూనివర్సిటీలో వీసీ, రిజిస్ట్రార్లు అనుసరిస్తున్న వైఖరిపై ఇతరత్రా అవకతవకలపై కూడా లింబాద్రికి వివరించారు. లింబాద్రిని కలిసినవారిలో విద్యార్థి జేఏసీ నాయకులు మాచర్ల రాంబాబు, అంబాల కిరణ్, నాగరాజు, శంకర్, మనోహర్, ఎండీ. పాషా, రాకేష్, కుమార్, రాజేష్ ఉన్నారు.

జాతీయ మహాసభను జయప్రదం చేయాలి

మడికొండ: నవంబర్ 2 నుంచి 6 వరకు పాట్నాలో జరిగే భారతీయ మజ్దూర్ యూనియన్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ పార్టీ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ రాంపూర్‌లో కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ కాజీపేట మండల కార్యదర్శి మునిగాల భిక్షపతి, సభ్యులు పాల్గొన్నారు.

తూర్పు ఎంసీపీఐ(యూ) అభ్యర్థిగా జగదీశ్వర్

వరంగల్ చౌరస్తా : వరంగల్ తూర్పు ఎంసీపీఐ (యూ) ఎమ్మెల్యే అభ్యర్థిగా సుంచు జగదీశ్వర్‌ను ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్, బీఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ సూర్యప్రకాశ్ ప్రకటించడంపై నాయకులు, కార్యకర్తలు స్వాగతించారు. వరంగల్‌లోని ఓంకార్ భవన్ ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బహుజన అభ్యర్థిగా కార్మిక కర్షక కష్ట జీవుల గొంతుకగా సుంచు జగదీశ్వర్‌ను గెలిపించాలని ఆకాంక్షించారు. జగదీశ్వర్ మాట్లాడుతూ నా అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిన పార్టీ రాష్ట్ర జిల్లా నాయకత్వానికి బీఎల్ఎఫ్ భాగస్వాములకు కృతజ్ఞతలు తెలిపారు.

డ్రెయినేజీ పనులు పూర్తి చేయించాలి

హన్మకొండ: తమ కాలనీకి మంజూరైన డ్రెయినేజీ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయించాలని హనుమకొండ గాంధీనగర్ కాలనీ అభివృద్ధి కమిటీ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను కోరింది. మంగళవారం హనుమకొండలోని సర్క్యూట్ హౌజ్‌లో వినయ్‌భాస్కర్‌ను గాంధీనగర్ అభివృద్ధి కమిటీ బాధ్యులు కలిసి వినతిపత్రం అందించారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా ఖరారైన సందర్భంగా శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. మెయిన్ రోడ్డు పనులతో పాటు డ్రెయినేజీ పనులను త్వరగా పూర్తి చేయించాలని కోరారు. స్పందించిన వినయ్ అధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో గాంధీనగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చెరుకు వెంకట రాజిరెడ్డి, కార్యదర్శి సత్తయ్య, గోపగాని అశోక్, మల్లా రెడ్డి, సురేందర్, సుభాష్, యాదగిరి. వీరేందర్ పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న సామాజిక కార్యకర్త

ఖిలా వరంగల్: మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌కు చెందిన కాశబోయిన లక్ష్మీ టీబీ(క్షయవ్యాధి)తో బాధపడుతోంది. భర్త భార్యను ఇంట్లో నుంచి గెంటేశాడు. కన్న వారికి చెప్పుకోలేక దిక్కుతోచని స్థితిలో ఆమెకున్న ముగ్గురు కుమార్తెల్లో చిన్న కుమార్తెను వెంట తీసుకుని ఇటీవల వరంగల్ రైల్వేస్టేషన్ థర్డ్ ప్లాట్ ఫారం మీదకు చేరుకుంది. రాత్రి తన 12 ఏళ్ల కుమార్తెతో తలదాచుకోగా పగలు శివనగర్ రహదారులపై భిక్షాటన చేసి ఆకలి తీర్చుకుంటున్నారు. విషయం తెలిసి వరంగల్ శంభునిపేటకు చెందిన సామాజిక కార్యకర్త ఎండి.ఫసీ వెంటనే స్పందించి ఆకలితో అలమటిస్తున్న తల్లికూతురును అక్కున చేర్చుకున్నాడు. ఆమె ఆరోగ్య పరిస్థితిని చూసి నెలకు సరిపడా టీబీ మందులు, ఆర్థికసాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. కుటుంబ వివరాలు సేకరించి తల్లికుమార్తెల అంగీకారం మేరకు మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరి సేవా వృద్ధాశ్రమం నిర్వాహకులకు అప్పగించారు. 12 ఏళ్ల కుమార్తెను మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బాలవికాస్ కేంద్రం అధికారులకు అప్పగించినట్లు ఎండి ఫసి తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



హసన్‌పర్తి: అనారోగ్యంతో మరణించిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే అ రూరి రమేష్ మంగళవారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన అంబాలకు చెందిన బండారి సమ్మక్క కుటుంబాన్ని ఎమ్మెల్యే ఓదార్చారు. మృతురాలి కుమారుడు జాగృతి జిల్లా అధ్యక్షుడు బండారి సుమన్‌ను పరామర్శించారు. అలాగే అనారోగ్యంతో మృతి చెందిన హసన్‌పర్తికి చెందిన విజయ మృతదేహాన్ని ఎమ్మెల్యే సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్, పీఏసీఎస్ చైర్మన్ రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వీసం సురేందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.